నమస్తే తెలంగాణ CLASSIFIED

JOBS

★సువర్ణ అవకాశం మార్కెటింగ్ చేయుటకు ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టలో GMR బృందావనము పద్మశాలి భవనమునకు ఆనుకొని, Monthly Assured Income మరియు బ్యాంకు లోను సౌకర్యంతో, అన్ని వసతులు కలిగిన Flats కలవు. ఫోన్: 9533363163, 9010332222.
NT-94233

DEALER'S & DISTRIBUTOR'S

★డీలర్స్ & డిస్ట్రిబూటర్స్ కావలెను Karimnagar పరిసరాలలో మా ప్రఖ్యాత కంపెనీ హెర్బల్ ప్రోడక్ట్ దోమల నివారణకు (మ్యాజిక్ మస్కిటో డ్రాప్స్) & హౌస్–హోల్డ్ క్లీనింగ్‌కు Karimnagar Division లో డీలర్స్ & డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ఫోన్: 9849192963, 9849053442 కల్పనా నేచురల్స్, www.kalpananaturals.com
NT-312516

పాస్‌పోర్ట్ పోయింది

★కలకొండ కిషన్‌రావు S/o విద్యాసాగర్‌రావు, H.No. 12-3-109/1/1, గ్రా॥ తెర్లుమద్ది, మం॥ ముస్తాబాద్, రాజన్నసిరిసిల్ల జిల్లా. నాయొక్క పాస్‌పోర్టు తెర్లుమద్ది నుండి ముస్తాబాద్‌కు వెళ్ళే మార్గంలో పోయింది. దొరికిన వారు. సంప్ర॥ 8885175405.
NTK-322328

CHANGE OF NAME

★I, KOTTOORI SREENIVAS, S/o. Ramulu, R/o. 2-10-379, Jyothi Nagar, Karimnagar, TS, have Changed My Name as KOTHURI SRINIVAS, S/o. Ramulu.
NT-315713

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194




కొత్తపల్లిలో పొలంలో నీటిని ఎత్తిపోస్తున్న రైతు

# 'వర్షా'తిరేకం

- ఉమ్మడి జిల్లాలో వానలు • జీవం పోసుకున్న పంటలు
- ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు • ఆనందంలో రైతులు

కరీంనగర్/ రాజన్నసిరిసిల్ల/ జగిత్యాల/ పెద్దపల్లి జూలై 19(నమస్తే తెలంగాణ): ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం రాత్రి ప్రారంభమైన వానలు మంగళ, బుధ వారాల్లోనూ ఎడతెరిపిలేకుండా పడుతున్నాయి. ఇన్నాళ్లు చినుకు కరువై వడలిపోయిన పంట చేన్లకు జీవం పోస్తున్నాయి. చెరువులు, కుంటలు జలకళను సంతరించుకుంటున్నాయి. పలుచోట్ల వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ సీజన్‌లో ఇదే అత్యధిక వర్షపాతం కావడంతో రైతులు సైతం సంతోషంలో మునిగితేలుతున్నారు. మరో నాలుగురోజులు వానలు పడతాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. కరీంనగర్ జిల్లాలో బుధవారం ఉదయం వరకు సగటున 17.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గంగాధర, చొప్పదండి, హుజూరాబాద్‌లో అధికంగా 68.6 నుంచి 65.2 మిల్లీ మీటర్ల అధిక వర్షం కురిసింది. సీజన్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు గన్నేరువరం, కరీంనగర్, మాన కొండూర్ మండలాలు మినహాయిస్తే మిగతా మండలాల్లో సాధారణ వర్షపాతం రికార్డయింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా బుధవారం తెల్లవారు జామునుంచి ఎడతెరిపిలేని వాన పడుతున్నది. జిల్లాలో 9.9మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. సిరిసిల్ల పాతబస్టాండ్, సంజీవయ్యనగర్ ప్రాంతాల్లో రోడ్లపైకి నీరు చేరింది. రాజన్నసిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలోని గర్జనపల్లి మూలవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. మద్దిమల్ల, రాయిని చెరువు, అడవిపదిర, ధర్మారం చెరువుల్లో వరద నీరు చేరింది. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా బుధవారం ఉదయం వరకు సగటున 42.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా మేడిపల్లిలో 38 మిల్లీమీటర్లు, సారంగాపూర్‌లో 35.8, మల్యాల మండలం మద్దుట్లలో 35.5, అత్యల్పంగా మల్లాపూర్‌లో 4.5 మిల్లీమీటర్లు, రాయికల్‌లో 4.0, ఇబ్రహీంపట్నం మండలం గోధూర్‌లో 3.0, మల్లాపూర్ మండలం రాఘవపట్నంలో 1.5 మిల్లీమీటర్ల వర్షపాతం రికార్డయింది. పెద్దపల్లి జిల్లాలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు ఎడతెరిపి లేని వర్షం కురుస్తున్నది. శ్రీరాంపూర్ మండలంలో అత్యధికంగా 21.9 మిల్లిమీటర్లు, ధర్మారంలో 18.2 వర్షపాతం రికార్డయింది. అత్యల్పంగా రామగుండంలో 5.4 మిల్లీమీటర్లు, కమాన్‌పూర్‌లో 8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.



హుజూరాబాద్‌టౌన్ : లోతట్టు ప్రాంతంలో నిలిచిన వర్షం నీరు

## అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కమాన్‌చౌరస్తా, జూలై 19 : జిల్లాలోని ప్ర భుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో అతిథి అధ్యాపకులుగా నియమించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి టీ రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా, జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోటనీ 1, జువాలజి 1, సైదాపూర్ ప్రభుత్వ జూ నియర్ కళాశాలలో మాథమెటిక్స్ 1, జూవాలజీ 1, హుజూరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జువాలజి 1, మాథమెటిక్స్ 1, ఫిషరీస్ 1, మానకొండూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మల్టీ పర్‌పస్ హెల్త్ వర్కర్(మహిళ) 1, కరీంనగర్ ఆర్ట్స్, కామర్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోటనీ 1, చిగురుమామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జువాలజీ 1, గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జువాలజీ 1, కరీంనగర్‌లోని సైన్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంగ్లిష్ 1, ఉర్దూ 1, కెమిస్ట్రీ(ఉర్దూ మీడియం)1, జువాలజీ 1, జువాలజి(ఉర్దూ మీడియం) 1, కరీంనగర్ బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉర్దూ 1, ఇంగ్లిష్ 1, సంస్కృతం 1, అరబి క్ 1, మాథమెటిక్స్ 1, కెమిస్ట్రీ(ఉర్దూ మీడి యం) 1, జువాలజి(ఉర్దూ మీడియం) 1, ఓఏ(షార్ట్‌హైండ్) 1, మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్(మహిళ) 1, ఫార్మటెక్ 1 ఖాళీలు ఉన్నాయన్నారు. ఇందు కోసం అభ్యర్థులు జూలై 24, 2023వ తేదీలోగా దరఖాస్తులను జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

# కాలిన ట్రాన్స్‌ఫార్మర్లకు పేటెంట్ కాంగ్రెస్‌దే

- రైతుల మధ్య గొడవలు పెట్టిన కాంగ్రెస్ కావాలా..? • 24గంటల కరెంట్ ఇస్తున్న కేసీఆర్ కావాలా..? • రైతులు ఆలోచించుకోవాలి • ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్, జూలై 19 : చెడిపోయిన కరెంట్ మోటర్లు, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లకు పేటెంట్ హక్కు కాంగ్రెస్‌దేనని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస రైతు వేదిక వద్ద వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా జగిత్యాల ఎమ్మెల్యే , జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత బుధవారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో దొంగ చాటుగా గేట్లు ఎత్తి గ్రామాల మధ్య గొడవలకు కారణమైన కాంగ్రెస్ కావాలా..? 24 గంట ల కరెంట్ ఇచ్చే కేసీఆర్ కావాలా..? రైతులు ఆలోచించుకోవాలన్నారు. పొలాస క్లస్టర్‌లో రైతుబంధు ద్వారా ₹23 కోట్ల 84 లక్షలు ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. పలు కారణాలతో చనిపోయిన రైతుల కుటుంబాలకు ₹2.5 కోట్లు రైతుబీమా జమ చేశామన్నారు. కరెంట్ సరఫరాపై శ్వేత పత్రం విడుదలకు సిద్ధమన్నారు. గతంలో తెలంగాణకు ముందు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని గంటలు కరెంట్ ఇచ్చారు. పంటల సాగు విస్తీర్ణం, కాలిపోయిన కరెంట్ మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ షాక్‌తో చనిపోయిన రైతులు, రాత్రిళ్లు రైతుల బాధలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పుడున్న కాంగ్రెస్ నాయకులు లేకముందే పొలాస, చల్‌గల్ ఫామ్‌లు ఏర్పాటు చేశారని, జిల్లాలో 2014లో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండితే 2023లో 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందన్నారు. ప్రతి పండుగకు, ఫంక్షన్‌కు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై చర్చ జరపాలన్నారు. గతంలో వ్యక్తి చనిపోతే కరెంట్ కోసం ఎదురు చూసే పరిస్థితి నిజం కాదా? అని ప్రశ్నించారు. జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, కాంగ్రెస్, బీజేపీ రెండు అవకాశవాద పార్టీలని విమర్శించారు. రై తులకు మంచి చేసే కేసీఆర్ కావాలో..? రైతులను ముంచే ప్రతిపక్షాలు కావాలో..నిర్ణయించుకోవాలన్నారు. రైతు భాందవుడు కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఇన్‌చార్జి ఎంపీపీ రాజేంద్రప్రసాద్, ఆర్బీఎస్ సభ్యులు బాల ముకుందం, ప్యాక్స్ చైర్మన్లు సందీప్ రావు, మహిపాల్‌రెడ్డి, ఆర్బీఎస్ మండల కన్వీనర్ నక్కల రవీందర్‌రెడ్డి, సర్పంచులు తిరుపతి, ప్రవీణ్, మార్కెట్ కమిటీ సభ్యులు జయరాం సురేశ్, రాజేశ్, నాయకులు దావ సురేశ్, ఆనందరావు, గిద్దె శంకర్, హరీశ్ ఉన్నారు.

# నమ్మితే మళ్లీ కష్టాలే

## రైతులను గోసపెట్టిన కాంగ్రెస్‌ను పాతరేయాలి

- బీఆర్ఎస్ పాలనలోనే నిరంతర విద్యుత్ • బీఆర్ఎస్ రాష్ట్ర నేత కల్వకుంట్ల సంజయ్



గోదూర్‌లోని రైతు సదస్సులో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు డా. కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి, జూలై 19: 'దేశాన్ని, రాష్ట్రాన్ని ఏండ్ల కేండ్లు పాలించిన కాంగ్రెస్ వ్యవసాయాన్ని పూర్తిగా విస్మరించి రైతులను నిండా ముంచింది. కరెంట్, సాగు నీరు ఇవ్వక అరిగోసపెట్టింది. నాటి బాధలను ఇంకా మర్చిపోలేదు. వారి పాపాలను కడిగేస్తూ తెలంగాణ ప్రభుత్వం సాగుకు నిరంతర కరెంట్ ఇస్తే.. జీర్ణించుకోలేక మూడు గంటలు చాలంటారా..? వారిని నమ్మితే మళ్లీ కరెంట్ కష్టాలే. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని పాతరేయాలి. నామ రూపాల్లేకుండా చేయాలి' అని బీఆర్ఎస్ రాష్ట్ర నేత డా.కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలం గోదూర్ రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన రైతు సమావేశానికి హాజరై మాట్లాడారు. రాష్ట్రం రాక ముందు రైతులు కరెంట్, సాగునీరు, ఎరువుల కోసం అరిగోస పడ్డారన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు 2 నుంచి 3 గంటలకు మించి కరెంటు ఇవ్వలేదని, రాత్రి పూట కరెంట్‌తో పంపు సెట్ల వద్ద ఎందరో చనిపోయిన ఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. రాష్ట్రం వచ్చినంక సీఎం కేసీఆర్ ఆలోచన విధానాలతో వ్యవసాయ రంగం రూపు రేఖలు మారిపోయాయని, సాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరాతో ప్రతి గ్రామం సస్యశ్యామలమయ్యాయని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలోనే రైతులకు నాణ్యమైన విద్యుత్ అందుతున్నదని, రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు విద్యుత్‌ను ఉచితంగా అందిస్తున్నదని వివరించారు. రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, రైతు సంక్షేమ పథకాలను చూసి మిగతా రాష్ట్రాల రైతులు మన రాష్ట్రం వైపు చూస్తున్నారన్నారు. నిరంతర విద్యుత్‌తో రైతులు మూడు పంటలు పండించుకుంటుంటే కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతున్నదని విమర్శించారు. సాగుకు మూడు గంటలు విద్యుత్ సరిపోతుందంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పొరపాటున కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్‌ను ఎత్తివేయడమే కాదు, వ్యవసాయానికి కరెంటు హాలిడేను ప్రకటిస్తుందన్నారు. మూడు పంటలకు కరెంటు ఇచ్చే బీఆర్ఎస్ పాలన కావాలా..? మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా..? అనే అంశాలపై రైతులు రచ్చబండల వద్ద చర్చించుకొని కాంగ్రెస్ పార్టీని తుంగలో తొక్కి పాతరేయాలని పిలుపునిచ్చారు. రైతు శ్రేయస్సు కోసం దేశంలోనే పనిచేస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం మనదన్నారు. గడిచిన తొమ్మిదేండ్లలో రైతుల మేలు కోసం నాలుగున్నర లక్షల కోట్లను వెచ్చించి అనేక విప్లవాత్మక పథకాలతో సీఎం కేసీఆర్ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు. రైతుల కండ్లలో ఆనందం చూడాలన్నదే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ సర్కారుకు రైతులు బాసటగా నిలవాలని, ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఇబ్రహీంపట్నం ఎంపీపీ జాజాల భీమేశ్వరీ, సర్పంచ్ సోమ ప్రభాకర్, ఉప సర్పంచ్ నల్ల తిరుపతిరెడ్డి, ఆర్బీఎస్ మండల కన్వీనర్ సుగుణాకర్‌రావు, ఆర్బీఎస్ గ్రామ కన్వీనర్లు భూమన్న, సత్యనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.